- మహిళల భద్రత కోసం షీ-బాక్స్ పోర్టల్
- ఎంపీలో దళిత మహిళ పై దాష్టీకం
- నేవీ అమ్ములపొదిలోకి ఐఎన్ఎస్ అరిఘాత్
- రాత్రివేళ సూర్యకాంతి విక్రయిస్తాం!
- శునకం ఆస్తులు రూ.3,300 కోట్లు!

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శుక్రవారం FRIDAY 30.8.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 86 ‖ వెల (Price) రూ.6.50

శుక్రవారం, సూర్యోదయం: 6-02, సూర్యాస్తమయం: 6-31. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం కృష్ణ పక్షం తిథి: ద్వాదశి రాత్రి 2-26 వరకు. నక్షత్రం: పునర్వసు సాయంత్రం 5-56 వరకు. వర్జ్యం: రాత్రి 2-31 నుంచి తెల్లవారుజామున 4-14 వరకు. రాహుకాలం: ఉదయం 10-43 నుంచి పగలు 12-16 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-32 నుంచి ఉదయం 9-22 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-41 నుంచి పగలు 1-31 వరకు. అమృతకాలం: పగలు 3-24 నుంచి సాయంత్రం 5-05 వరకు. పుబ్బ కార్తె పగలు 3-46 గంటలకు.

- ఆప్యాయ ఆలింగనం

ఐదున్నర నెలల విరామం తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కే కవిత గురువారం తన తండ్రి కేసీఆర్‌ను ఎర్రవల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన పాదాలకు నమస్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కన్నబిడ్డను చూడగానే భావోద్వేగానికి గురైన కేసీఆర్ ఆమెను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు.

సుప్రీంనే తప్పపడ్తరా?

మాకు రాజకీయాలు అంటగడ్తరా?: రేవంత్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం

బీఆర్ఎస్-బీజేపీ ఒప్పందంలో భాగంగానే కవితకు బెయిల్ వచ్చింది. ఆమె బెయిల్ కోసం బీఆర్ఎస్ ఎంపీ సీట్లు త్యాగం చేసింది నిజం. సిసోడియా, కేజ్రీవాల్‌కు రాని బెయిల్ ఐదు నెలల్లోనే కవితకు ఎలా వచ్చింది?

- బుధవారం చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

మేం రాజకీయ నాయకులను పట్టించుకోం. మా ఆదేశాలను ఎవరైనా విమర్శించినా ఇబ్బంది లేదు. మా మనస్సాక్షి ప్రకారం, మేము చేసిన ప్రమాణం ప్రకారం మా కర్తవ్యాన్ని నిర్వర్తిస్తాం.

– సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం

సీఎం వ్యాఖ్యలు అవాంఛనీయం. ఆయన తరపున మేము క్షమాపణలు కోరుతున్నాం. ఆయనకు కౌన్సెలింగ్ ఇస్తాం. మరోసారి ఇలా జరుగకుండా చూసుకుంటాం.

ధర్మాసనంతో రేవంత్ తరపు న్యాయవాదులు

జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ కేవీ విశ్వనాథన్

రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి ఇదేనా మీరు మాట్లాడేది?

ఒక సీఎం చేసే ప్రకటనేనా ఇది.. మీ పద్ధతేం బాగోలేదు

ఆ వ్యాఖ్యలు ప్రజల్లో భయాందోళనలు రేకెత్తిస్తాయి

పార్టీలను సంప్రదించి నిర్ణయాలు తీసుకుంటామా?

అత్యున్నత న్యాయస్థానంపై ఆయనకు గౌరవం లేదా?

కవిత బెయిల్‌పై సీఎం వ్యాఖ్యల మీద ధర్మాసనం ఆగ్రహం

హైదరాబాద్, ఆగస్టు 29 (నమస్తే తెలంగాణ): ఎమ్మెల్సీ కవిత బెయిల్ విషయంలో అడ్డగోలు వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు తీర్పును తప్పు పడ్తారా? అంటూ తీవ్రస్థాయిలో మండిపడింది. 'కోర్టులంటే గౌరవం లేదా?' అంటూ కన్నెర్రజేసింది. పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించింది. ఢిల్లీ మద్యం విధానం కేసులో ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అయితే బీజేపీ-బీఆర్ఎస్ ఒప్పందంలో భాగంగానే కవితకు బెయిల్ వచ్చిందంటూ బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. సిసోడియా, కేజ్రీవాల్‌కు రాని బెయిల్ ఐదు నెలల్లోనే కవితకు ఎలా వచ్చిందని ప్రశ్నించారు. కవిత బెయిల్ కోసం బీఆర్ఎస్ ఎంపీ సీట్లను త్యాగం చేసిందని అన్నారు. ఈ వ్యాఖ్యలపై గురువారం సుప్రీంకోర్టు తీవ్రంగా మండిపడింది. ఓటుకు నోటు కేసు విచారణను వేరే రాష్ట్రానికి తరలించాలంటూ 2వ పేజీలో

మహబూబ్‌నగర్‌లోని ఆదర్శనగర్ కాలనీలో అధికారులు కూల్చివేసిన నిర్మాణాలు.. ఇల్లు కూల్చడంతో రోదిస్తున్న ఓ బాధితురాలు

మా భూములు చెరబట్టిండ్రు..!

దొంగ పత్రాలతో అపర్ణ రియల్ ఎస్టేట్ కంపెనీ దౌర్జన్యం

మంత్రి పొంగులేటి పేరు చెప్పి బెదిరిస్తున్నరు

బౌన్సర్లు, సెక్యూరిటీతో దాడులు చేయిస్తున్నరు

సీఎం రేవంత్‌రెడ్డే మాకు న్యాయం చేయాలి

కొండకల్ తండా గిరిజనుల గోడు 6

100జీబీ దాకా ఉచిత స్టోరేజీ

కస్టమర్లకు జియో ఏఐ, క్లౌడ్ వెల్‌కమ్ ఆఫర్

దీపావళి నుంచి అందుబాటులోకి.. 8

చౌక ధరలకు డాటా-పవర్డ్ ఏఐ సర్వీసులు

రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ వ్యాఖ్య

దివ్యాంగుల ఇండ్లపైకి బుల్డోజర్

సీఎం సొంత జిల్లాలో 75 ఇండ్లు కూల్చివేత

ఆదర్శనగర్‌లో అర్ధరాత్రి బీభత్సం

రెవెన్యూ అధికారుల హైడ్రా అవతారం.. పేదలపై అధికారుల ప్రతాపం

ఆర్డీవో, డీఎస్పీ సమక్షంలో కట్టడాలు నేలమట్టం

లబోదిబోమంటున్న పేదలు

20 ఏండ్లుగా ఆక్రమణలు అధికార్లకు కనిపించలేదా?

కలెక్టరేట్ ఎదుట ఆందోళన

పేదలపైనా మీ ప్రతాపం?: శ్రీనివాస్‌గౌడ్ ఆగ్రహం

మహబూబ్‌నగర్, ఆగస్టు 29 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): ఈ రోజు గడిచిందని గుండెపై చెయ్యేసుకొని పడుకున్న ఆ పేదలు.. ఈ ప్రజాపాలనలో అదే కాళరాత్రి అవుతుందని ఊహించలేదు! తమ బతుకులు బాగుపడుతాయేమోనన్న భ్రమతో గెలిపించిన ఇదే కాంగ్రెస్, తమను రోడ్డు పాలు జేస్తుందని కలగనలేదు! 15 ఏండ్ల కిందట ఇదే కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన పట్టాలతో కట్టుకున్న ఇండ్లను ఇంత నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తుందని 5వ పేజీలో

బియ్యం, బట్టలు అన్నిట్ల మన్నువడ్డది

మేము ఇక్కడ ఇల్లు కట్టుకొని పదిహేనేండ్లయింది. పానం బాగలేక మేం దవాఖానల ఉంటే రాత్రికిరాత్రే వచ్చి మా ఇల్లు కూలగొట్టిండ్రు. మేమిద్దరం దివ్యాంగులం. అప్ప సప్ప చేసి ఇల్లు కట్టుకున్నం. అది కూడా లేకుండ చేసిండ్రు. మాకు అన్యాయం చేసిండ్రు. మా ఇంట్ల సామాన్లు అట్లనే ఉన్నయ్. బియ్యం, బట్టలు అన్నింట్ల మన్నువడ్డది. మేం రోడ్డున పడ్డం. సామాన్లు ఉండంగనే కూలగొడితె ఎట్ల. ఆడపిల్లలతోని ఏడికి పోవాలె? ఏంజెయ్యాలె? ఇంటి ట్యాక్స్ కట్టినం. ఎందుకు కూలగొట్టిండ్రో అర్థమైతలేదు. ఏం చెప్పకుండ రాత్రిపూట వచ్చి కూలగొట్టుడు ఏం పద్ధతి?

-మరుగుజ్జు భోజ్యా నాయక్ ఆవేదన

రైతును ముంచిన గజదొంగ రేవంత్

రుణమాఫీ 100 శాతం ఏ ఊర్లో అయిందో రాహుల్‌గాంధీ వచ్చి చూపించాలి

మంత్రులే మాఫీ పూర్తికాలేదంటున్నరు

కొండారెడ్డిపల్లిలో అయినా అయిందా?

రేవంత్‌రెడ్డిది చిట్‌చాట్ కాదు..చీట్‌చాట్

ఫోర్త్ సిటీ పేరుతో సీఎం బంధువుల దందా

హైడ్రా పేరుతో ప్రతిపక్షాలే టార్గెట్

మీడియా ఇష్టాగోష్టిలో హరీశ్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 29 (నమస్తే తెలంగాణ): 'రూ.50 లక్షలు ఇస్తూ దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి. రైతులను మోసం చేసిన గజదొంగ. దేవుళ్లు, రైతులను మోసం చేసిన చరిత్ర. బ్లాక్‌మెయిలర్లకు బాడాబాబువు. రూ.50 లక్షలతో పట్టుబడ్డ దొంగవు.. నువ్వు నన్ను దొంగ అంటవా?' అని సీఎం రేవంత్‌పై మాజీమంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా 100 శాతం రుణమాఫీ అయ్యిందా చూపించాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రశ్నించారు. రాహుల్ రాష్ట్రానికి వస్తే తానే స్వాగతం పలుకుతానని, సీఎం సొంతూరు కొండారెడ్డిపల్లి అయినా, 3వ పేజీలో

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE

Venkobb FROZEN CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate	Ex Farm Live Bird kg	Dressed with Skin kg
	109	190
₹ 72	Retail Live Bird kg	Skin Less kg
	131	216

Conditions Apply.

Issued in the interest of consumers

కూల్చివేత కాదు.. షోకాజ్ నోటీసులు

రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు 5

దుర్గంచెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాల కూల్చివేతలపై విచారణ

అనుమతి ఇచ్చిన అధికారులపై కేసులు

ఆక్రమిత నిర్మాణాలకు సంబంధించి పోలీసులకు ఇరిగేషన్ శాఖ, హైడ్రా ఫిర్యాదు 5

అలిసిపోయినట్టు అనిపిస్తుందా?

డీహైడ్రేషన్* కావచ్చు

ORSL® | తొందరగా కోలుకోండి.[1,2,3,4]

భారతదేశ నెంబర్.1# ఎలక్ట్రోలైట్ తాగండి

*NOT FOR DEHYDRATION DURING DIARRHEA.

Creative Visualization of a scientist behind ORSL®

#Basis IQVIA MAT Survey - Oct'22 to Sep'23

Creative Visualization. Refer product pack for details. ORSL® variants are standardized 'food' products in the category of 'Electrolyte Drinks' under FSSAI.

ORSL® is only a trademark and does not represent its true nature. These are not an ORS. Not to be consumed during diarrhea.

ORSL® is not intended for prevention, alleviation, treatment, or cure of any disease or disorder.

Reference: 1. Malve H et al. J Assoc Physicians India 2023;71(5):34-38. | 2. Reddy BR et al. Journal of the Association of Physicians of India.2024.10.59556/japi.72.0394

3. Ghosh A et al. Int J Contemp Pediatr. 2023;10(3):429-438. | 4. Reddy BR et al. Journal of the Association of Physicians of India (2024): 10.59556/japi.72.0547